# స్వర్ణం ,రజిత పథకాలు సాధించిన సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులు

## రెజ్లింగ్ ,కరాటే పోటీల్లో ప్రతిభ

## విద్యార్థులకు అభినందనలు

## ప్రిన్సిపల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి



చుంచుపల్లి , ఎన్ 45 న్యూస్ , మండల పరిధిలోని ధన్ బాద్ గ్రామ పంచాయతీలో గల సెయింట్ జోసెఫ్ హై స్కూల్ నందు 7వ తరగతి చదువుతున్న వి. హర్షవర్ధన్ , అబ్దుల్ అయాన్ ఈనెల 21న త్రీ ఇంక్లైన్ స్పోర్ట్స్ గ్రౌండ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా రెజ్లింగ్ ఛాంపియన్షిప్ 2025 పోటీల్లో మాస్టర్ వి. హర్షవర్ధన్ 36 కేజీ విభాగంలో స్వర్ణం, మాస్టర్ అబ్దుల్ అయాన్ 36 కేజీ విభాగంలో రజిత పథకం సాధించాడు.3వ తరగతి చదువుతున్న సిహెచ్. జైదీప్ ఈనెల 23న ఎంపవర్మెంట్ సెంటర్, హనుమాన్ బస్తీ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన ఉమ్మడి రాష్ట్ర తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ఇన్విటేషన్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీల్లో మాస్టర్ సిహెచ్ జయదీప్ కాటా ఈవెంట్ లో( 8 సంవత్సల గ్రూప్) స్వర్ణం సాధించాడు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ వీరి ముగ్గురిని అభినందిస్తూ భవిష్యత్తులో జాతీయస్థాయి పోటీల్లో మరెన్నో పథకాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో టీచింగ్ ,నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు

# మహాశివరాత్రికి ముస్తాబైన దేవాలయాలు




చుంచుపల్లి , ఎన్ 45 న్యూస్ ,మండల పరిధిలో విద్యానగర్ కాలనీ , పెనగడప , రుద్రంపూర్ , తదితర గ్రామపంచాయతీలలో గల శివాలయాలు మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా విద్యుత్ కాంతులతో ముస్తాబు చేశారు . సాయంత్రంశివపార్వతుల కళ్యాణం కోసం ప్రత్యేక ఏర్పాటు చేశారు . దీనిలో భాగంగా రుద్రంపూర్ గ్రామం నందు గల శ్రీ సీతారామ ఆంజనేయ దేవాలయంలో గల శివాలయం నందు మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు , సాయంత్రం శివపార్వతుల కళ్యాణం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందికి కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ వారు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులకు కోరారు .

# మద్దెల ఎస్తర్ రాణికి నివాళులు అర్పించిన ఎండి రజాక్



కొత్తగూడెం , ఎన్ 45 న్యూస్ ,ప్రముఖ ఉపాధ్యాయులు మద్దెల శివకుమార్ సతీమణి ఎస్తర్ రాణి అకాల మరణం పట్ల వారి స్వగృహంలో ఆమె పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించిన టీబీజీకేఎస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ . ఈ కార్యక్రమంలో టీబీజీకేస్ నాయకులు ఎస్. కె. గౌస్ , కనుకుంట్ల శీను , వాసు , సకినాల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు .

# మద్దెల ఎస్తర్ రాణికి నివాళులర్పించిన సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ



కొత్తగూడెం , ఎన్ 45 న్యూస్ ,ప్రముఖ ఉపాధ్యాయులు , సంఘ సేవకులు మద్దెలశివకుమార్ సతీమణి ఎస్తర్ రాణి అకాల మరణం పట్ల ఆమె భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, అమ్మవరపు సత్యనారాయణ, లిక్కి బాలరాజు ,భూక్య రమేష్ పాల్గొన్నారు.

## సిఈఐఆర్ పోర్టల్ ద్వారా పోలీసులు రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను బాధితులకు అందచేత

## సిబ్బందికి అభినందనలు

## ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం , ఎన్ 45 న్యూస్ ,జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న భాదితులకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి తిరిగి వారికి ఎస్పి రోహిత్ రాజు చేతుల మీదుగా అందజేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సిఈఐఆర్ పోర్టల్ ద్వారా అందుకున్న ఫిర్యాదులతో బాధితులు కోల్పోయిన మొబైల్ ఫోన్లను కనిపెట్టడం జరిగితుందన్నారు.గత రెండు నెలల వ్యవధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న 170 మంది భాధితులకు ఎస్పీ కార్యాలయంలో తిరిగి వారి ఫోన్లను అందజేశారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను అవతల వ్యక్తి వినియోగించాలని ప్రయత్నించినప్పుడు మాత్రమే అట్టి మొబైల్ ను ట్రేస్ చేయగలమని అన్నారు. అనంతరం బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి వారికి అందజేయడంలో కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందజేశారు .ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,ఐటి సెల్ ఇంచార్జి సీఐ నాగరాజు రెడ్డి ,ఐటి సెల్ సభ్యులు విజయ్,నవీన్,మహేష్ తదితరులు పాల్గొన్నారు









# సాహితీ కళాశాలలో ఫేర్ వల్ డే వేడుకలు




ఇల్లందు ఎస్ 45 న్యూస్: సాహితి కళాశాలలో మంగళవారం జరిగిన ఫేర్ వెల్ డే వేడుకలు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో అంబరాన్ని అంటాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇల్లందు డిఎస్పి ఎన్ చంద్రభాను మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని తెలిపారు ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లలు పట్ల ఎన్నో ఆశలు పెట్టుకుంటారు కనుక విద్యార్థులు వారి తల్లిదండ్రులను దృష్టిలో ఉంచుకొని ముందుకు అడుగు వేయాలని, . సివిల్స్ వైపు దృష్టి




పెట్టమని సూచించారు, మరో ముఖ్య అతిథి ఇల్లందు మున్సిపల్ కమిషనర్ సిహెచ్. శ్రీకాంత్ మాట్లాడుతూ సమయం అందరికీ ఒకేలా ఉంటుంది. విద్యార్థులు ముఖ్యంగా ఉన్నత శిఖరాలను చేరాలని, వారు సమయం వృధా చేయకుండా చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ రామలింగేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి, పరీక్ష సెంటర్ కు ముందుగానే చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు ఎం సి. నాగిరెడ్డి . కె ఎస్ వి సుధాకర్ ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు విలువైన సమయాన్ని వృధా చేయకుండా చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గుజ్జర్లపూడి రాంబాబు అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ.




బయ్యారం(ఎన్ 45 న్యూస్)బయ్యారం మండల బాలుర హైస్కూల్ ఆవరణలో మండల ఎమ్ఈఓ పి.దేవేంద్ర చారి చేతుల మీదుగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్రం నూతన క్యాలెండర్-2024 అలాగే క్యాలెండర్ స్టిక్కర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ 317 జీవో పరిష్కారం, సిపిఎస్ రద్దు అలాగే తెలుగు ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కారం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ యు పి పి ఎస్ సభ్యులు, ఉపాధ్యాయులు బిక్షం,లక్ష్మీనారాయణ,రామేశ్వరరావు,శ్రీనివాస్,బి.రవీందర్, సుధాకర్,లక్ష్మయ్య,నజీమా,విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ అఫ్ బరోడా సేవలను వినియోగించుకోవాలి-జి .యం



ఇల్లందు(ఎన్ 45 న్యూస్)- సింగరేణి సంస్థ లో పనిచేసే ఉద్యోగులు బ్యాంక్ అఫ్ బరోడా సేవలను వినియోగించుకోవాలని ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంక్ అఫ్ బరోడా నందు శాలరీ ఎకౌంటు కలిగి ఉన్న అధికారులకు, ఉద్యోగులకు బ్యాంక్ అఫ్ బరోడా వారు ప్రమాద బీమా కవరేజ్ పొడిగించారు. ఈ బీమా కవరేజ్ లో భాగంగా ఉద్యోగి వ్యక్తిగత ప్రమాదంలో మరణించిన కవరేజీ రూ. 1 కోటి (డ్యూటీ లో మరణిస్తే 1.25 కోట్లు), యాక్సిడెంట్ డెత్ కవర్, జీతం ఖాతాకు లింక్ చేయబడిన రుపేయి డెబిట్ కార్డ్ పై కవరేజీ రూ.2 లక్షల వరకు మరియు ప్రమాదము లో శాశ్వత వికలాంగుడు అయితే 1 కోటి, ప్రమాదము లో తాత్కాలిక వికలాంగుడు అయితే 75 లక్షల వరకు అదే విధంగా ఎయిర్ యాక్సిడెంట్ డెత్ కవర్ (డ్యూటీ లో లేనివారికి రూ.2 కోట్లు అలాగే డ్యూటీ లో ఉన్న వారికీ రూ.2.25కోట్లు) గ్రూప్ ప్రమాద బీమా కవరేజ్ రూ.15 లక్షల వరకు అందిస్తుంది. ఉద్యోగులు సద్వినియోగం చేసుకోగలరని తెలియజేశారు.

# ప్రభుత్వం తునికాకు మొడెం కొట్టించి, పనులను వెంటనే చేపట్టాలి.

## మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య డిమాండ్



ఇల్లందు రూరల్,ఎన్ 45 న్యూస్ – తునికి ఆకు సేకరణ యూనిట్లను వేలం పాట ప్రభుత్వమే నిర్వహించి సీజన్ ప్రారంభించాలని, ముఖ్యంగ మోదం నరికించే పనులు విస్తృతంగా చేపట్టాలని తద్వారా తునికాకు వస్తుందని . సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య  వస్తుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంత ఆదివాసీలకు, ఇతర పేదలకు ఉపాధి కల్పించాలని, 50 ఆకుల కట్టకు ఐదు రూపాయలు ధర నిర్ణయించాలని, గత బోనస్ ను వెంటనే చెల్లించాలని, తునికాకు సేకరిస్తున్న కూలీలకు భీమా సౌకర్యం కల్పించాలని ,కల్లాలలో మంచినీరు, వైద్య సౌకర్యం కల్పించాలని, కల్లాలలో జరిగే ఇతరపనులకు గతం కంటే 25% అదనంగా రేట్లు  పెంచాలని ,ఏజెన్సీ ప్రాంతా అభివృద్ధికి, ఉపాధికి బీడీ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, తునికాకు నిలువ చేయుటకు నిలువ గోడములు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్. అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందు లో  జిల్లా సూపర్డెంట్ కి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య రాష్ట్ర నాయకులు నాయని రాజు అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేసి జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న .లు మాట్లాడుతూ ఈ సంవత్సరం అనగా 2025 వేసవికాలంలో రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతంలో ఏ పని దొరకని సమయంలో తునికి ఆకు (బీడీ ఆకు)సేకరణ పనులు చేపట్టడం ద్వారా ఆదివాసులకు ఇతర పేదలకు ఉపాధిని కల్పించడానికి మంచి అవకాశం ఉంటుందని ఈ తునికాకు ఏజెన్సీ ప్రాంతంలో సహజమైన ఆదాయ వనరు. దీనికోసం ప్రభుత్వానికి ప్రత్యేకంగా పెట్టుబడి కూడా అవసరం  ఉండదన్నారు. తూనీకాకు యూనిట్లకు వేలం పాటలు నిర్వహించి ప్రభుత్వం నిర్వహించడం ద్వారా మోడం నరికించే పనులు వెంటనే చేపడితే ఉత్పత్తి విస్తృతంగా వస్తుందని ఆకు వేపుగా పెరుగుతుందని ఈ విధంగా ఉత్పత్తి అయిన ఆకును సకాలంలో సేకరించుటకు  ప్రజలకు చేతినిండా పని లభిస్తుందని తద్వారా పేద ప్రజలకు ఆదాయం వస్తుందని అన్నారు . ఏజెన్సీ ప్రాంతంలో లక్షలాది మందికి ఉపాధి లభించడమే కాకుండా బయట ప్రాంతంలో ఉన్న బీడీ వర్కర్స్ లో కూడా లక్షలాదిమందికి ఉపాధి కలుగుతుందని అదే విధంగా ఈ ప్రాంత వనరులను వినియోగించుకొని ఈ ప్రాంతంలోని ప్రభుత్వమే స్వయంగా బీడీ పరిశ్రమను ఏర్పాటు చేయవచ్చు అన్నారు. దానికి అనుబంధంగా నిలువ గోడములు కూడా ఏర్పాటు చేయవచ్చు ఇందులో లక్షలాది మంది నిరుద్యోగులు ఉపాధి క కల్పించవచ్చని అన్నారు .ఈ కార్యక్రమం లో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా  నాయకులు  ఆర్ ఎస్ సి బోసన్న .యాకబ్ షావలి .డివిజన్ నాయకులు .ఆవుల కిరణ్, స్వర్ణభాక రామ్మూర్తి . అజ్మీర బిచ్చ మండల నాయకులు బానోతు వీరన్న . గుర్రంయాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడి మాస్ లైన్ పార్టీనా ..? బి ఆర్ ఎస్ పార్టీనా..?

## –బి ఆర్ ఎస్ మద్దతుతో సీఎం, కాంగ్రెస్ పై విమర్శలు

## –నియోజకవర్గం లో గుమ్మడి అభివృద్ధి చేసిందేమీ లేదు

## –సిపిఐ ఎంఎల్ మాస్ లైవ్ నేతలపై కాంగ్రెస్ నేతలు ధ్వజం



ఇల్లందు రూరల్ 45 న్యూస్: ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మాస్ లైన్ పార్టీనా..? బి ఆర్ ఎస్ పార్టీనా..? తమకు అర్థం కావడం లేదని, బి ఆర్ ఎస్ మద్దతుతోనే నేడు సీఎం అపాయింట్మెంట్ లభించలేదని సాకుతో తమ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీని అబాస్ పాలు చేసేందుకు గుమ్మడి తప్పుడు విమర్శలు చేస్తున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, కాంగ్రెస్ పార్టీ ఇల్లందు మండల అధ్యక్షుడు పులి సైదులు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నేతలపై ధ్వజమెత్తారు. మంగళవారం ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ, కాంగ్రెస్ పార్టీ ,సీఎం రేవంత్ రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు.గుమ్మడి నర్సయ్య ఎమ్మెల్యేగా పనిచేసిన హయాంలో నియోజకవర్గం అంధకారంలో నెట్టి వేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యేగా కనకయ్య పనిచేసినహయాంలో ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామాలలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న హయాంలోనే ఇల్లందు నియోజకవర్గంలోని ఏజెన్సీ ప్రాంతాలలో పోడు సాగుదారులకు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఏజెన్సీలో పోడు పట్టాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గుమ్మడి నర్సయ్యకు రాష్ట్ర సీఎం అపాయింట్మెంట్ ఎలా తీసుకోవాలో తెలియకపోవడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీని అబాస్ పాలు చేస్తే సహించేది లేదని, నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే మంచిదని మాస్ లైన్ నేతలను హెచ్చరించారు. నియోజకవర్గ సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్లాలని గుమ్మడి నర్సయ్యకు అనిపిస్తే తమ పార్టీ ఎమ్మెల్యే కనకయ్య ను గుమ్మడి కలిస్తే ఎమ్మెల్యే తద్వారా సీఎం అపాయింట్మెంట్ కల్పించడం జరుగుతుందని సూచించారు. సీతారామ ప్రాజెక్టు కు బీజం వేసి ఒదే ఎమ్మెల్యే కనకయ్య, గత ఎమ్మెల్యే నిర్లక్ష్య వైఖరితో ప్రాజెక్టు వేరే ప్రాంతానికి తరలి వెళ్ళినట్లు చెప్పారు. విలేకరుల సమావేశంలో ఇల్లందు మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మాజీ సర్పంచ్ లు స్రవంతి, కల్తీ పద్మ ,పాయం స్వాతి నాయకులు హరికృష్ణ ,ఆంజనేయులు ,కిరణ్ ,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు